## గౌరవనీయ న్యాయమూర్తి డాక్టర్ షమీమ్ అఖ్తర్

## క్రిమినల్ రివిజన్ కేసు నంబరు.1678/2014

**ఉత్తర్వు:**

సి.ఆర్.పి.సి. సెక్షన్లు 397 మరియు 401 కింద వాది – నిందితుడు రంగారెడ్డి జిల్లా, 5వ అదనపు సెషన్స్ జడ్జి (ఫాస్ట్ ట్రాక్ కోర్టు) యొక్క క్రిమినల్ అప్పీలు నంబరు.271/2013, తేదీ 11-08-2014 నాటి తీర్పునకు వ్యతిరేకంగా ఈ వ్యాజ్యన్ని దాఖలు చేశారు.

2. ప్రతివాది నంబరు.2 నెగోషియేబుల్ ఇన్స్ట్రు మెంట్స్ చట్టం , 1881 (క్లుప్తంగా ఎన్.ఐ చట్టము) సెక్షన్ 138 కింద శిక్షర్హమైన నేరానికి వాది నెం.1 మరియు మరొకరికి వ్యతిరేకంగా ఈ కింది విధంగా ఆరోపిస్తూ ఫిర్యాదును దాఖలు చేశారు.

ఫిర్యాదు దారుడు ఒక ఎన్.ఆర్.ఐ (అమెరికా పౌరుడు). ఎ1, ఎ2 యొక్క మామ ఎ2. ప్రకాశం జిల్లా ఒంగోలులో డిటిఒసి కొరియర్ సర్వీసును నడుపుతున్నారు. ఫిర్యాది మరియు ఎ2 చిన్ననాటి స్నేహితులు మరియు దూరపు బంధువులు. ఎ2 దుష్ప్రేరణతో ఫిర్యాది ఒంగోలులోని మెస్సర్స్ టేస్ట్ హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే హోటల్ వ్యాపారంలో భారీ మొత్తాలను పెట్టుబడి పెట్టాడు. స్నేహితం దృష్ట్యా, బ్యాంకు ఖాతాను నిర్వహించడానికి అధికారికంగా ఎ2కు ఒక వాటా ఇవ్వబడింది. ఎ2 దుష్ప్రేరణతో ఫిర్యాది ఒంగోలులోని మెస్సర్స్ టేస్ట్ హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే హోటల్ వ్యాపారంలో భారీ మొత్తాలను పెట్టుబడి పెట్టాడు. ఆయన ఎ2 యొక్క బ్యాంకు ఖాతాకు ఎప్పటికప్పుడు వివిధ మార్గాల ద్వారా సుమారు రూ.5కోట్లు బదిలీ చేశారు. ఆయన అమాయకత్వం మరియు దేశంలో లేక పోవడం వలన అనుకూలంగా తీసుకుని ఎ2, ఎ1 మరియు ఇతర కుటుంబ సభ్యులా పేరిట భూములు, ఆస్తులు కొనుగోలు చేసి అన్యాయంగా సుసంపన్నం

చేసుకున్నాడు. పెద్దల జోక్యంతో ఎ1, ఎ2 మరియు ఇతర బంధువులు సమస్యను పరిష్కరించాడానికి ముందుకు వచ్చి, ఫిర్యాదు దారులకు భూములు బదిలీ చేయడానికి అంగీకరించారు. వీరితోపా ఎ1, ఎ2 మరియు ఇతర కుటుంబ సభ్యులు తమ బాధ్యతలను నిర్వహించడానికి ఆయన పేరుపై చెక్కులు ఇచ్చారు. ఆ చెక్కులలో ఒక చెక్కు నెం.365228, తేది.01-03-2010, రూపాయలు 10 లక్షల కొరకు ఎ1 ఇవ్వగా ఫిర్యాది దానిని బ్యాంకులో సమర్పించారు. అయితే బ్యాంకు వారు 'తగినంత నగదు నిల్వ లేదు' అని ఎండోర్స్ మెంటు ఇస్తూ ఆ చెక్కును వాపసు చేశారు. ఎన్.ఐ చట్టము, సెక్షన్ 138 కింద వర్తించే విధంగా, నిందితుడు చెక్ బౌన్స్ చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించకపోవడంతో, ప్రస్తుత ఫిర్యాదును హైదరాబాద్ ఎల్.బి.నగరులోని సైబరాబాద్ 13వ మెట్రోపాలిటన్ మెజిసేట్ ముందు దాఖలు చేశారు.

3. ఎ1 మరియు ఎ2 లపై ఎన్.ఐ. చట్టం, సెక్షన్ 138 ప్రకారం శిక్షర్హమైన నేరానికి సంబంధించిన కేసును మేజిస్ట్రేట్ పరిగణనలోనికి తీసుకున్నారు. క్రిమినల్ పిటిషన్ నంబరు.296/2011లో ఎ2 పై విచారణను తేది.22-03-2011 నాటి ఉత్తర్వు ద్వారా ఈ న్యాయస్థానం రద్దు చేసింది.

4. సి.ఆర్.పి.సి. సెక్షన్ 251 కింద ఎ1 ను పరిశీలించినపుడు, అతను తనపై వచ్చిన నిందారోపణ ఖండించాడు.

5. తన వాదనను నిరూపించడానికి ఫిర్యాదు దారు పి.డబ్ల్యు.1 మరియు 2 పరిశీలించి తన తరపున ఎక్స్.పి.1 నుండి పి.23 మార్కును పొందాడు.

6. దీనికి సంబంధించి అతనికి వ్యతిరేకంగా ఫిర్యాది యొక్క సాక్ష్యుల సాక్ష్యములో

అతనికి వ్యతిరేకంగా కనుగొనబడిన నేరంలో ఇరికించు సాక్ష్యము గురించి ప్రాసిక్యూషన్ సాక్ష్యము ముగిసిన తర్వాత ఎ1 సెక్షన్ 313 సి.ఆర్.పి.సి. కింద పరీక్షించబడ్డాడు. అదే విషయాన్ని ఆయన ఖండించారు. ఆయన తరపున మౌఖిక సాక్ష్యం లేదా దస్తావేజుల సాక్ష్యం సమర్పించబడలేదు.

7. సాక్ష్యము పరిశీలించిన తరువాత ట్రయల్ కోర్టు ఎన్.ఐ.చట్టము సెక్షన్ 138 ప్రకారం శిక్షించదగిన నేరానికి నిందితుడిని దోషిగా నిర్ధారించింది, తదనుగుణంగా అతన్ని దోషిగా నిర్ధారించి ఏడాది సాధారణ జైలు శిక్ష మరియు రూ.3000/- జరిమానా విధించడమైనది. జరిమానా కట్టనిచో మరో 2 నెలల సాధారణ జైలు శిక్ష విధించబడును మరియు రూ.10,00,000/- నష్ట పరిహారం చెల్లించవలెను. ఈ శిక్షను సవాలు చేస్తూ ఎ1 రంగారెడ్డి జిల్లా 5వ అదనపు సెషన్స్ జడ్జి (ఫాస్ట్ ట్రాక్ కోర్టు)లో దాఖలు చేసిన వ్యాజ్యం క్రిమినల్ అప్పీలు నం.271/2013. అప్పీలేట్ న్యాయస్థానము, ఆక్షేపిత తీర్పులో, అప్పీలును పాక్షికంగా అనుమతిస్తూ ట్రయల్ కోర్టు విధించిన జైలు శిక్ష, మంజూరైన పరిహారాన్ని ధృవీకరించింది కాని జరిమానాను రద్దు చేసింది. దీనిని సవాలు చేస్తూ, ప్రస్తుత రివిజన్ ను నిందితులు దాఖలు చేశారు.

8. పిటిషనర్ –ఎ1 యొక్క న్యాయవాది, పార్టీ ఇన్ పర్సన్ గా ప్రతివాది నెంబరు.2 యొక్క వాదనలు విన్నాము. మరియు రికార్డును పరిశీలించడమైనది.

9. ఎన్.ఐ. చట్టము యొక్క సెక్షన్ 138 కింద శిక్షర్హమైన నేరానికి పిటిషనర్ ఎ1 ను దిగువ కోర్టులు తప్పుగా దోషులుగా నిర్ధారించి శిక్ష విధించాయని పిటిషనర్-ఎ1 తరపు న్యాయవాది వాదించారు. ఎన్.ఐ. చట్టం, సెక్షన్లు 118 మరియు 139 ల ప్రకారం ఈ

వ్యాజ్యంలో వాస్తవాలు ఖండించబడినవి, చట్టబద్ధంగా అమలు పరచబడిన అప్పీలు, బాధ్యతలు ఏవీ లేవు. పిటిషనర్ –ఎ1 తన కేసుకు దన్నుగా ఆధారపడిన ఈ తీర్పులు కింది కోర్టులు పరిగణనలోకి తీసుకోలేదు. అనగా రంగప్ప వి.శ్రీమోహన్ (2010 (4) సుప్రీం 169); కమల ఎస్.వి.విద్యాధరన్ ఎం.జె. మరియు ఇతరులు (2007(2)సుప్రీం 611); కృష్ణ జనార్ధన్ భట్ వి. దత్తాత్రేయ జి. హెగ్డే (2008(1) సుప్రీం 306) మరియు మెస్సర్స్ కుమార్ ఎక్స్ పోర్ట్స్ వి. మెస్సర్స్ శర్మ కార్ పెట్స్ (2009(1) సుప్రీం 231) మరియు తప్పుగా రూ.10లక్షలు జరిమానా విధించాడనీ, చివరిగా రివిజన్ ను అనుమతించమని ప్రార్ధించెను.

10. మరోవైపు, ప్రతివాది నంబరు.2 వ్యక్తిగతంగా హాజరైన రెండు న్యాయస్థానాలు సరైన దృక్పథంతో సాక్ష్యాలను ఆకళించుకొని దిగువ న్యాయస్థానాలు నమోదు చేసిన ఫలితాలను, నమోదు చేసిన సాక్ష్యాలను సరైన రీతిలో అర్ధం చేసుకోవడంపై ఆధారపడి ఉన్నాయనీ, ఇందులో జోక్యం చేసుకోవడానికి ఎటువంటి ఆధారాలు లేవనీ చివరికి రివిజన్ కేసును కొట్టివేయమని అభ్యర్ధించారు.

11. ఇపుడు పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశం ఏమిటంటే, దిగువ రెండు న్యాయస్థానాల నిర్ణయాలు చట్టబద్ధమైనవి, సరైనవి, స్థిరమైనవా?

12. ఈ న్యాయస్థాన పునర్విచారణ అధికార పరిధి సెక్షన్ 401 సి.ఆర్.పి.సి. ఈ పరిణామాలు తుంచబడినవి. ఈ నిర్ణయాలు ఎటువంటి సాక్ష్యము లేదా వక్రత ఆధారంగా లేనిచో, లేదో నిందితుడిని దోషిగా నిర్ధారించడంలో ఆమోద యోగ్యం కానీ సాక్ష్యాన్ని పరిగణనలోకి తీసుకోకపోతే లేదా అనుమతించదగిన సాక్ష్యాన్ని విస్మరించకపోతే,

సాధారణంగా రెండు న్యాయస్థానం ప్రస్తుత నిర్ణయాలను అంతరాయం కలిగించడానికి పునర్విచారణ అధికారాలను ఉపయోగించలేము.

13. ప్రతివాది నెం.2– ఫిర్యాదు దారు ఒక ఎన్.ఆర్.ఐ. అని ఎ1 ఎ2 కు మామ అని రికార్డులోని సాక్ష్యం వెల్లడిస్తున్నది. ఒంగోలులో డి.టి.డి.సి. సర్వీసును ఎ2 నడుపుతున్నాడు. ఎ2 దుష్ప్రేరణతో, ఫిర్యాది రూ.36 లక్షలు పెట్టుబడి పెట్టాడు, స్నేహితులు మరియు బ్యాంకుల నుండి చేతి ఋణాల ద్వారా రూ.40 లక్షలు మరియు రూ.70 లక్షలు హోటల్ వ్యాపారంలో పొందారు. అతనితో స్నేహం కారణంగా ఒక వాటాను ఎ2 ఇవ్వడం జరిగింది. బ్యాంకు ఖాతాను నిర్వహించే అధికారంతో మరియు మెస్సర్స్ టెస్ట్ హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఒంగోలు, పేరుతో వ్యాపారం నిర్వహించే అధికారంతో ఆయనను డైరెక్టరుగా నియమించారు. ఫిర్యాది ఎప్పటికప్పుడు వివిధ మార్గాల ద్వారా రూ.5 కోట్లు ఎ2 కు పంపాడు. ఫిర్యాదుదారుని నుండి భారీ మొత్తాన్ని తీసుకున్న తర్వాత ఎ2, అమాయకత్వం మరియు స్నేహాన్ని ఆసరాగా తీసుకుని ఎ1 మరియు అతని ఇతర కుటుంబ సభ్యుల పేరిట భూ ఆస్తులను కొనుగోలు చేసి చట్ట విరుద్ధంగా సంపన్నుడయ్యాడు. ఫిర్యాదు దారుడు ఎ–2ను కొనుగోళ్ల వివరాలు అడిగినపుడు, అతనికి తాను పంపిన నిధులను ఎ–2 దుర్వినియోగం చేశాడని తెలిసింది. ఎ–1 కూడా ఫిర్యాదుదారు పంపిన మొత్తం నుండి తన పేరిట ఆస్తిని సేకరించాడు. ఏ.2 ఫిర్యాదుదారు నిధులతో అతని పేరు మీద మరియు ఇతర సన్నిహితుల పేరిట దాదాపు 377 గుంట్ల భూమిని కొనుగోలు చేసింది. ఎ1 మరియు ఎ2 చిన్న వ్యాపారులు మరియు వారి వద్ద భారీ పెట్టుబడులు పెట్టాడానికి డబ్బు లేదు. పెద్దల జోక్యంతో ఎ1, ఎ2, వారి బంధువులు అతని సమస్యను పరిష్కరించడానికి మరియు భూములను అతని పేరు మీద బదలాయించడానికి ముందుకు వచ్చారు. ఈ ఒప్పందం ప్రకారం ఎ2 ప్రామిసరీ నోట్లను వ్రాయడానికి మరియు ఎ1, ఎ2 మరియు ఇతర

కుటుంబ సభ్యులు ఫిర్యాది పేరుపై చెక్కులను ఇచ్చారు.

14. ఫిర్యాదు దారుడు పి.డబ్ల్యు.1గా తన ముఖ్య పరీక్షలో ఫిర్యాది యొక్క ప్రతి పాదనలను పునరుద్ఘాటించారు. ఎక్స్.పి.1 అనేది ఎ1 జారీ చేసిన చెక్. దీనిని సమర్పించినపుడు ఎక్స్.పి.2 చెక్ రిటర్న్ మెమో కింద వాపసు చేయబడింది. ఎక్స్.పి.3 అంది చట్టబద్ధమైన నోటీసు యొక్క కార్యలయనకలు పత్రము. ఎక్స్.పి.4 అనేది తిరిగి వచ్చిన పోస్టల్ కవర్ ఎక్స్.పి.5 మరియు పి.6లు రిజిస్టర్డ్ సేల్ డీడ్ ల యొక్క ధృవపరచబడిన పత్రాలు. ఎక్స్.పి.8 నుండి పి.23 వరకు వివిధ ఇ–మెయిల్స్ ఉన్నాయి. అతని వాదనను నమ్మడానికి అతని క్రాస్–ఎగ్జామినేషన్లో ఏది వెల్లడి కాలేదు. అతని వాదన స్థిరంగా ఉండిపోయింది.

15. రికార్డులలో వెల్లడించిన సాక్ష్యం ప్రకారం ఎ.1 ఎక్స్.పి.1 పై తన సంతకం చేసినట్లు తేలింది. అందువల్ల, విచారణను ఆమోదించడానికి సంబంధించి ఫిర్యాదు దారునికి అనుకూలంగా నిజమనే భావనను తీసుకోవచ్చు. ఎ1 మౌఖిక లేదా డాక్యుమెంటరీ సాక్ష్యము ఏవీ సమర్పించలేదు. పి.డబ్ల్యు.1 యొక్క క్రాస్—ఎగ్జామినేషన్ లో కొన్ని సూచనలు చేయడం తప్ప, ఈ భావనను ఖండించడానికి ఏమీ లభించలేదు. ఏ1 సాక్షుల బోనులోకి రావడాన్ని కూడా ఎంచుకోలేదు. ఈ పరిస్థితులలో చట్టబద్ధంగా అమలు చేయదగిన రుణం లేదా బాధ్యత లేదని నిర్ధారించలేము. ట్రయల్ కోర్టు ఎ.1 తరపున సమర్పించిన నివేదికలను సమగ్రంగా పరిశీలించింది. అందువల్ల ఎన్.ఐ.చట్టము, 118, 139 సెక్షన్లు కింద అనుమానాలు ఫిర్యాదు దారునికి అనుకూలంగా అందుబాటులో ఉన్నాయి. ఎన్.ఐ.చట్టము సెక్షన్ 138 ప్రకారం ఎ1 నేరం చేశాడని ట్రయల్ కోర్టు సరిగానే ధృవీకరించగా, అప్పీలేటు కోర్టు కూడా ఖచ్చితంగా సరియైనదేయని ధృవీకరించింది.

16. శిక్షకు సంబంధించి, అప్పీలేట్ కోర్టు సరిగానే జరిమానా విధించడాన్ని రద్దు చేసింది, ఎందుకంటే సెక్షన్ 357 కింద జరిమానా మరియు నష్ట పరిహారం ఏక కాలంలో విధించలేము. దిగువ న్యాయస్థానాల నిర్ణయాలు రికార్డులలో సాక్ష్యాల ప్రకారం సరియైనవే. ఇక్కడ న్యాయ విఘాతము ఏమీ లేదు. ఈ విషయంలో జోక్యం చేసుకోవడానికి ఎటువంటి ఆధారం లేదు. ఈ రివిజన్ కేసులో ఎటువంటి విశిష్టత లేదు. దీనిని కొట్టివేయబడింది.

17. ఫలితంగా, క్రిమినల్ రివిజన్ కేసు కొట్టివేయబడింది. ప్రస్తుత క్రిమినల్ రివిజన్ కేసు కొట్టివేయబడిన సందర్భంలో తగు చర్యలు తీసుకోవాలని ట్రయల్ కోర్టును ఆదేశించడమైనది.

షమీమ్ అఖ్తర్, న్యాయమూర్తి

తేదీ: 17. 04. 2018